REGD. NO. H 10 · విడిప్రతి 0–30 పై. · 13–9–68 శుక్రవారం

**షా ఫీ స్టోర్సు**

అన్నపూర్ణాలాడ్జి ఎదుటకు మార్చబడినది.

బృందావనం-నెల్లూరు. ఫోన్: 746

5 సం॥నుండి మీచే ఆదరాభిమానముల చూరగొంటు నృత్యమైననెయ్యి–వెన్నకు పేరుపొందిన 'షా ఫీ స్టోర్సు'ను వేదారు పేట క్రాసింగునుండి బృందావనం అన్నపూర్ణా లాడ్జి యెదుటకు మార్చినందుకు మా ఖాతాదారులకు–మా అభిమానులకు తెలియపరచడమయినది.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 40 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 37

14-9-68 శనివారం నుండి
నెల్లూరు
శ్రీ లీలామహల్ లో

MARY POPPINS

ఫ్యామిలీ ఎంటర్‌టెయిన్మెంటు
సౌండ్ ఆఫ్ మ్యూజిక్ మాదిరి
పిక్చరు.

## మీరు నమ్ముతారా?

## కాని, నమ్మకతప్పదు!

# ఐ. ఆర్. 8 ఎకరాకు 7 పుట్లు!

## వాకాడులో దిగ్భ్రమ గొలిపే పంట!

దిగ్భ్రమగొలిపేవార్త. నమ్మశక్యంకాని వార్త. అయినా నమ్మక తప్పదు. సిద్ధిపురంలో శ్రీ తేగా రమణారెడ్డికి ఐ. ఆర్. 8 ఎకరాకు 6½ పుట్టి పండినాయంటే, నమ్మినవాళ్ళకంటే నమ్మకుండిన వాళ్ళే ఎక్కువగా కనుపించారు. అదేదో వ్యవహారంలే అన్నారు; ఎకరాలో అంత పంట రావడం ఎట్లా సాధ్యంలే అని కొందరను

**మా కర్షక విలేఖరి**

కున్నారు. ఏమైతేనేమి, ఆఖరున నమ్మక తప్పలేదు. అంతకు ముందు, గత సంవత్సరం శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డికి ఎకరాకు 4 పుట్లు అయినదంటేనే ఆశ్చర్య పోయారు. అటువంటివారికి సిద్ధిపురం 6½ పుట్లపుదంతం నమ్మకంకల్గించడం కష్టమే. అటువంటిది, ఇప్పుడు వాకాడులో, శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డిగారికి ఎకరాకు 7 పుట్లా 3 తూములు పండినదంటే దిగ్భ్రాంతి కలుగక ఏమౌతుంది?

9 తేది శ్రీ బాలకృష్ణారెడ్డిగారు ఫోను చేశారు– 8 తేది సమితి వ్యవసాయశాఖాధికారి సమక్షంలో 10 సెంట్లు కోసి కొలిస్తే 6 పుట్లు అయ్యాయని ఫోనుచేసినప్పుడు, ఇది కలా, వైష్ణవమాయా అనిపించింది. అప్పుడు నిజంగా అయింది 6¾ పుట్టికి పైగానేనట; కాని అయింది అయినట్లుచెప్తే అనలే నమ్మరేమని, కొంత తగ్గించి చెప్పారట శ్రీ బాలకృష్ణారెడ్డి. ఆ సంగతి తర్వాత తెలిసింది. ఇది జరిగిన రెండు రోజుల తర్వాత జిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రీ గోపాలకృష్ణమూర్తిగారు పోయి దగ్గరుండి మరో పదిసెంట్లు కోయించి, కొట్టించి చూచారు. జిల్లా వ్యవసాయ శాఖాధికారేకాకుండా, మరికొందరు అధికారులు, సమితి అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వారి సిబ్బంది కూడా దీనికి ప్రత్యక్షసాక్షులుగవుండినారట. ఆ 10 సెంట్లలో 608 కిలోల ధాన్యం వచ్చింది; అంటే 14 తూములు రాలిందన్నమాట. ఈ దామాషాన లెక్కవేస్తే ఎకరాకు 7 పుట్ల 3 తూములు పండినట్లవుతుంది. ఈ పైరును; కోసిన పదిసెంట్లలో రాలినధాన్యం బస్తాలు, జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసరు వగైరాలలోకలసి ఫోటోలు తీశారు. వాటిని వచ్చేవారం పాఠకులు చూడగలరు.

—కొరవ 7 వ పేజీలో


నాణ్యతకు
మన్నికకు
వ్రాతసుఖమునకు




అరుణా
పేనాలనే వాడండి.

పెన్ కార్నర్, నెల్లూరు.

## నిలువునా ఎండిపోయిన కనిగిరి రిజర్వాయరు



గతవారం ఎండిన నెల్లూరుచెరువు చూశారు. ఇప్పుడు ఇది ఎండి బండబీడుగావున్న కనిగిరి రిజర్వాయరు. (2 తేది తీసిన చిత్రం ఇది). రిజర్వాయరు నిర్మాణమైన తర్వాత ఈ 80 ఏళ్లలో బహుశా ఎండిపోయి ఎరుగదు. అందువల్లే, ఢిల్లీలో మనముఖ్యమంత్రి రాష్ట్రంలోని క్షామ తీవ్రతను వివరించుటకు కనిగిరి రిజర్వాయరునుకూడా వుదహరించారు. చిత్రంలో అక్కడక్కడ తెల్లగావున్నది నీళ్లుకాదు–ఎండిపోయిన పాచి!

# కాంగ్రెస్‌సంఘాల ఎన్నికలు

## ఒప్పందావకాశాలు లేవు - నెల్లూరుజిల్లా విషయం ముఖ్యమంత్రి రాజీచేస్తారా?

**మా హైదరాబాదు విలేఖరి**

ఈ నెల 16 నుంచి మళ్ళీ రాష్ట్రమంతటా వివిధ కాంగ్రెస్ సంఘాలకు ఎన్నికలు జరుగుతాయని ప్రదేశ్ కాంగ్రెస్ రిటర్నింగ్ ఆఫీసర్ నారపరెడ్డిగారు ప్రకటించారు. కాంగ్రెస్ నాయకులు అన్ని ముఠాలవారు కూడా ఇందుకై సన్నద్ధులవుతున్నారు.

క్రితం నెలలోనే జరిగిపోవలసిన ఈ ఎన్నికలు వాయిదాపడడానికి కారణం "జమీన్‌రైతు" పాఠకులకు తెలిసినదే. ఉభయవర్గాల్లో, ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం సభ్యుల విషయంలోను, ప్రదేశ్ కార్యవర్గం నిర్మాణం విషయంలోను ఒప్పందం కుదిరినట్టుగానే, అదే ప్రాతిపదిక పై జిల్లా-తాలూకా- బ్లాకు సంఘాల విషయంలో కూడా ఒప్పందం కుదిరి, ఏకగ్రీవంగానే ఎన్నికలు జరిగిపోతాయని భావించే ఆనాడు ఎన్నికల కార్యక్రమం వాయిదా వేయడం జరిగింది.

కాని అలాంటి ఒప్పందం అంగీకారం ఏమీ కనిపించడంలేదు. ఒప్పందం జరగడం నేటిపరిస్థితిలో అధికార వర్గంలో ఎవరికీ ఇష్టంగాకూడాలేదు. ఒప్పందాలు మైనారిటీవర్గమైన అసంతృప్తి వాదులకు అంగీకార యోగ్యమేకాని ఆ వర్గమంతా ఛిన్నాభిన్నమై పోతున్నట్లు కనిపిస్తున్నది. వీరికిప్పుడు నాయకుడెవరో లేక ఎవరెవరో బోధపడకుండావుంది. పైగావీరిలోకొందరు

—కొరవ 7 వ పేజీలో

నీటిఎద్దడి పోగొట్టండి

జి. సి. ఐ. సి. ఏజెన్సీస్

యమునాబిల్డింగ్సు - టౌనుహాలు ఎదురుగా

ట్రంకురోడ్డు – నెల్లూరు.

★ ★ ★

బెస్టు అండ్ కో., వారి వర్తింగ్టను - సిమ్సను మానోబ్లాకు - ఎలెక్ట్రిక్ పంపుసెట్లు - క్రాంప్టను వారి మోటార్లు - ఎలెక్ట్రిక్ బల్బులు, ఫ్యానులు మొదలగునవి మావద్ద దొరకును.

